నేటి దినపత్రిక

# సూర్య

18వ వసంతంలోకి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శనివారం | 12 అక్టోబర్ 2024 | పేజీలు 8


మెగా ప్రాజెక్ట్ పనితీరుపై..

## మంత్రి నారాయణ సీరియస్

- సిబ్బంది పని తీరు మార్చుకోవాలంటూ హెచ్చరిక
- గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి.. ఈ ప్రభుత్వంలో అవలంభిస్తే ఊరుకోం
- మహ్మదాపురంలోని మెగా వాటర్‌ప్లాంట్‌ను సందర్శించిన మంత్రి



2లో..










# వైసీపీని తిరుగులేని శక్తి తయారు చేయడమే లక్ష్యం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిగా తయారు చేయడమే తమ లక్ష్యమని నియోజకవర్గ నేతలు పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, కందుకూరు నియోజవర్గానికి చెందిన వైసీపీ నియోజకవర్గ స్థాయి సమన్వయకర్తల సమావేశం మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలో పార్టీ ప్రతిష్టానికి చేపట్టవలసిన చర్యల గురించి విస్తృతంగా చర్చించారు. జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవల్సిన చర్యల గురించి సమావేశంలో పాల్గొన్న నియోజకవర్గాల ఇంఛార్జీలు పలు సలహాలు, సూచనలు తెలియజేశారు. జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కమిటీల ఏర్పాటు, అనుబంధ సంఘాల కమిటీలతో పాటు, అధికార ప్రతినిధుల నియామకాలను కూడా నియో జకవర్గాల ఇంఛార్జీల సూచనలతో, జిల్లా సీనియర్ నాయకుల సలహాతో త్వరలోనే పూర్తి చేస్తామని జిల్లా అధ్య క్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. జిల్లాలో వైసీపీని ప్రణాళికా బద్ధంగా ముందుకు తీసుకొని వెళ్లడానికి రోడ్ మ్యాప్ సిద్ధం చేయనున్నట్లు నాయకులు తెలిపారు. జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరినీ ఒక్కతాటిపై తీసుకొనివచ్చి, జిల్లాలో తిరుగులేని శక్తిగా తయారు చేయడమే తమ లక్ష్యమని నియోజకవర్గాల సమన్వయకర్తలందరూ ముక్తకంఠంతో ప్రకటించారు. సమావేశంలో నాయకులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేరిగ మురళీధర్, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, కిలివేటి సంజీవయ్య, మేకపాటి విక్రమ్‌రెడ్డి, బుర్ర మధుసూదన్ యాదవ్, నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, ఆనం విజయ కుమార్ రెడ్డి, మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 93 ఎర్ర చందనం దుంగలు స్వాధీనం

## రెండు కార్లుతో ఐదుగురు అరెస్ట్



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా సోమశిల సమీపంలో 93 ఎర్రచందనం దుంగలు, రెండు కార్లు స్వాధీనం చేసుకుని, ఐదుగురు స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్‌ఫోర్స్ ఇంచార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాలు మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ బాలిరెడ్డి మార్గదర్శకత్వంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. రాబడిన విశ్వసనీయ సమాచారంతో ఆర్ఐ (ఆపరేషన్స్) సురేష్ కుమార్‌రెడ్డి టీమ్స్‌లోని ఆర్ఎస్ఐలు సురేష్‌బాబు, విష్ణువర్ధన్ కుమార్ బృందం సోమశిల-అనంత సాగరం మార్గంలో ఐదుగురు వ్యక్తులను పట్టుకున్నారు. వారిలో నలుగురిని తమిళనాడు తిరువన్నామలై జిల్లా, ఒకరిని పాండిచ్చేరి వాసులుగా గుర్తించారు. వారి నుంచి 93 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వారిని టాస్క్‌ఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తరలించగా, ఎస్ఐ సీహెచ్ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆపరేషన్‌లో పాల్గొన్న సిబ్బందికి ఎస్పీ రివార్డులు ప్రకటించారు. ఇందులో ముఖ్యులపై పీడీ యాక్ట్ నమోదు చేయడానికి సిద్ధం చేస్తున్నారు.

# నిత్యం ట్రాఫిక్ సమస్య!

- ఇది వన్‌వే.. అని ఏర్పాటు చేసిన అధికారులు
- అమలు మాత్రం కనిపించడం లేదు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నిత్యం వేలాది మంది తిరిగే ప్రధాన ప్రాంతం.. వ్యాపార కేంద్రం. అయితే నగరంలోని ట్రంక్ రోడ్డు ప్రాంతం ట్రాఫిక్ సమస్యకు కేంద్రంగా మారిపోయింది. గాంధీ బొమ్మ నుంచి ఏసీ సెంటర్ వరకు వన్‌వే అని అధికారులు ఏర్పాటు చేశారు. కానీ దీని అమలు మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. ఇందుకు విరుద్ధంగా వాహనాలు, ఆటోలు రోడ్లపైన నిలిచిపోతున్నాయి. దీంతో నగరంలో ప్రతి రెండు గంటలకు ట్రాఫిక్ స్తంభించిపోతుంది. ఆత్మకూరు బస్టాండు, గాంధీబొమ్మ సెంటర్, కనక మహల్ సెంటర్, పీఆర్సీ ప్రాంతాలు నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వ్యాపారం కూడళ్లలైన ఆత్మకూరు బస్టాండ్, చందు ఏసీ సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, ట్రంక్ రోడ్డు ప్రాంతాల్లో ఆటోలు ఒక క్రమ పద్ధతి లేకుండా బండి పక్కన బండి రావడంతో ఉమ్మ రోడ్డు మొత్తం ఆటోలు మినహా ఇంకేవీ కనిపించడం లేదు. అదే క్రమంలో వన్‌వే రూట్‌గా ప్రకటించిన గాంధీభవన్ ఏసీ సెంటర్ వరకు ఇది ఎక్కడ అమలు కావడం లేదు. రాంగ్ రూట్లో వాహనాలు ఎక్కువగా ఈ దారిలో కనిపిస్తున్నాయి. పండుగలు పర్వదినాలు వేళలో షాపింగ్ చేయుటకు నెల్లూరు నగరానికి వివిధ ప్రాంతాల నుండి తరలివస్తారు. నగరంలో ఎక్కడ ఫుట్‌పాత్‌లు లేవు. ఉన్న రోడ్లలోని ఇరువైపులా పార్కింగ్ ఉండడంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు పలు ఇబ్బందులు ఎదురుకోవాల్సి వస్తుంది. అనేక సందర్భాల్లో ద్విచక్ర వాహనాలపై ముగ్గురు, నలుగురికి ప్రయాణిస్తూ.. ప్రమాదాలు జరిగిన సంఘటనలు అనేకమున్నాయి. ఇకనైనా ట్రాఫిక్ పోలీసు వారు స్పందించి నగరంలో అస్తవ్యస్తంగా ఉన్న ట్రాఫిక్ సమస్యను చక్కబెట్టాలని పలువురు కోరుతున్నారు.

# మిత్రమా.. నేనున్నా!

## క్లాస్‌మీట్ కోడూరు సుబ్బారెడ్డిని పరామర్శించిన మంత్రి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలోని 9వ డివిజన్‌లో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి డాక్టర్ పొంగూరు నారాయణ క్లాస్‌మీట్ కోడూరు సుబ్బారెడ్డి నివాసం ఉంటున్నారు. గత కొద్దిరోజులు సుబ్బారెడ్డి ఆరోగ్యం బాగా లేదు. ఈ విషయం తెలుసుకున్న తన మిత్రుడు మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. సుబ్బారెడ్డి నీకు నేనున్నా.. ఏం అధైర్యపడొద్దు.. నీకు ఏం కావాలన్నా.. నేను చూసుకుంటా.. అని తన ఫ్రెండ్ సుబ్బారెడ్డికి, వారి కుటుంబ సభ్యులకి మంత్రి నారాయణ కొండంత ధైర్యాన్ని ఇచ్చారు. దీంతో సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

# మెగా ప్రాజెక్ట్ పనితీరుపై.. మంత్రి నారాయణ సీరియస్



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మహ్మదాపురం వద్ద ఉన్న మెగా వాటర్‌ప్లాంట్‌ను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పరిశీలించారు. గత రెండు రోజులుగా నెల్లూరు నగరానికి నీటి సరఫరా నిలిచిపోయిన విషయం తెలుసుకున్న మంత్రి నారాయణ వెంటనే మెగా వాటర్ ప్లాంట్‌ను తనిఖీ చేశారు. మెగా ప్రాజెక్టు యాజమాన్యం తీరుపై మంత్రి నారాయణ అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఉదయంలోపు నెల్లూరు నగరానికి నీరు సరఫరా కావాలని ఆదేశాలు జారీ చేసి, మెగా ప్రాజెక్టు డైరెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి పని తీరు మార్చుకోవాలంటూ హెచ్చరించారు. గత ప్రభుత్వంలో చేసిన లోపాల కారణంగానే నేడు ఈ సమస్య వచ్చిందంటూ మంత్రి నారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వెంటనే పరిస్థితిని చక్కదిద్దాలని అక్కడ ఉన్న జిల్లాస్థాయి అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ చేతగాని పాలనలో దాడి తప్పిన అభివృద్ధిని సరిచేసి, రాష్ట్రాన్ని అన్ని విధాలా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజలు కాస్తంతా సమయం ఇవ్వాలని కోరారు. 2014-2019 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో నెల్లూరు పట్టణంలోని 88 వేల ఇళ్లకు రూ.550 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి సిస్టమ్, మరో రూ.550 కోట్ల నిధులతో స్వచ్ఛమైన తాగునీటి పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఆ మేరకు రాబోయే 30 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పొదలకూరు మండలం మహ్మదాపురం వద్ద పంపింగ్ సిస్టమ్‌ను డిజైన్ చేసినట్లు తెలిపారు. రెండు ట్రాన్స్‌ఫార్మర్లు, మూడు మోటార్లను ఏర్పాటు చేశామన్నారు. అయితే అనివార్యకారణాల ఇక్కడ బుధవారం ట్రాన్స్‌ఫార్మర్ పేలడంతో నెల్లూరు పట్టణానికి తాగునీటి సరఫరా ఆగిపోయిందని విచారం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని అధికారులు ముందుగానే పట్టణ ప్రజలకు తెలియజేసి.. మరమ్మతులకు చర్యలు చేపట్టారన్నారు. కానీ గత ప్రభుత్వ నిర్వాహకం వల్ల ఎంతో బృహత్తరమైన ఈ ప్రాజెక్ట్‌ను గాలికొదిలేసి తగిన భద్రత చర్యలు చేపట్టలేదని మండిపడ్డారు. దీంతో గత ప్రభుత్వ హయాంలోనే ఓ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోగా, మోటార్ల పనితీరు అంతంత మాత్రంగానే ఉందన్నారు. కాంట్రాక్టర్‌కు డబ్బులు ఇవ్వకపోవడం వాటి నిర్వహణ లేకపోయిందని చెప్పారు. మూడు పంపుల్లో రెండు పంపులు చెడి పోయాయని, కేవలం ఒక పంపు పని చేయడంతో నీటి సరఫరా తక్కువగా జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒకటే చెబుతారని, ఫీల్డ్ తిరిగితేనే సమస్యలు తెలుస్తాయని, దాని ప్రకారం ఈరోజు తాను ఇక్కడికి రాబట్టే అసలు సమస్య ఏమిటో తెలిసిందని చెప్పారు. ఒక వేళ తాను ఇక్కడికి రాకుంటే ఈ సమస్య తెలిసి ఉండేది కాదన్నారు. పట్టణ ప్రజల శ్రేయస్సు దృష్ట్యా మెగా కంపెనీతో మాట్లాడి వెను వెంటనే తాగునీటి సరఫరా అయ్యేందుకు అన్నీ ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించామని చెప్పారు. క్షేత్రస్థాయిలో నాయకులు, ఎమ్మెల్యేలు తిరిగితే సమస్య ఏమిటో ప్రభుత్వానికి తెలుస్తుందని మంత్రి నారాయణ తెలియజేశారు. తాగునీటి ప్రాజెక్ట్ కోసం మిగిలిన 5శాతం పనులను పూర్తి చేసేందుకు నిధులు సైతం అందజేస్తున్నట్లు చెప్పారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులను కూడా వేగవంతం చేస్తున్నామన్నారు. ఇలాంటి అభివృద్ధి పనులు చేపట్టాలని కేంద్రప్రభుత్వం నుంచి నిధులు ఇస్తే.. గత ప్రభుత్వం అడ్డదారుల్లో ఖర్చు చేసేందని మండిపడ్డారు. గత ప్రభుత్వం ఇష్టానుసారంగా నిధులు ఖర్చు చేయడంతో కనీస పనులకు కూడా నిధులు లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. నెల్లూరును స్మార్ట్‌సిటీగా మార్చేందుకు ప్రజలు కాస్త సమయం ఇవ్వాలని కోరారు. మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ఇటీవల నిధులను మంజూరు చేశామని చెప్పారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్ట్‌లన్నింటిని వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం వాటా పెట్టలేక మూసేశారని మండిపడ్డారు. అమృత్‌కు రూ.8 వేల కోట్ల నిధులు కేంద్రప్రభుత్వం మంజూరు చేస్తే.. సమాన వాటాలు పెట్టలేక గత ప్రభుత్వం వదిలేసిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం తిరిగి అమృత్‌ను ప్రారంభిస్తుందని చెప్పారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి ద్వారా స్వచ్ఛమైన నెల్లూరు సిటీని తయారు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని, అయితే ప్రజలు కాస్త టైమ్ ఇవ్వాలని, అంతా సమన్వయం చేస్తామని మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కోరారు.

కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జీఎం విజయ భాస్కర్‌రెడ్డితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# అతిథి గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కరెంటు ఆఫీస్‌లో విద్యుత్ శాఖ అతిథిగృహాన్ని శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలు ప్రారంభించారు. అత్యాధునిక వసతులతో ఈ అతిథి గృహం నిర్మించారు. చూడచక్కగా, మంచి వసతులతో నిర్మించిన విద్యుత్ శాఖ ఎస్‌ఈ, ఇతర అధికారులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నిర్మించడం చాలా సులభం, నిర్వహణ చాలా కష్టం. పదికాలాలపాటు బాగుండాలంటే నిర్వహణను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, స్థానిక కార్పొరేటర్ భీమినేని మురహరి, బీజేపీ నాయకులు గడ్డం విజయ్ కుమార్, టీడీపీ నాయకులు ఉప్పు భాస్కర్, రమణయ్య నాయుడు, రమణ, అరవింద్, భరత్, సుబ్బరాజు, ప్రణీత్, తరుణ్, జనసేన నాయకులు బిల్లా ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వేదమంత్రాలతో అదాని కృష్ణపట్నం పోర్టులో వాహన పూజ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వేద మంత్రోచ్ఛారణ మధ్య శుక్రవారం దుర్గాష్టమి సందర్భంగా ఆదాని కృష్ణపట్నం పోర్టులో ఘనంగా వాహనాలకు వాహన పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ ఆధ్వర్యంలో కృష్ణపట్నం పోర్టు పరిపాలన భవన ప్రాంగణంలో జరిగిన ఈ పూజకు అధికారులు హాజరై వాహనాలకు ప్రత్యేక పూజలు చేశారు. తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. వాహన వినియోగంలో ఎటువంటి సూచనలు జాగ్రత్తలు పాటించాలి అనే విషయాలపై అవగాహన కల్పిస్తూ పూజలు చేశారు. దుర్గాష్టమి నాడు ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీ అందులో భాగంగానే ఆదాని కృష్ణపట్నం పోర్టులను వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ వాహన ఇన్‌చార్జ్ గోపికృష్ణ, పుచ్చలపల్లి శ్రీనివాసులు, జి.రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ పొరుగు సేవల సిబ్బందికి నూతన వస్త్రాల బహూకరణ



**కావలి, మేజర్‌న్యూస్ :** విజయదశమి పండుగ సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసీ, కావలి బస్టాండ్‌లో పనిచేస్తున్న పొరుగు సేవల సిబ్బందికి డిపో మేనేజర్ నూతన వస్త్రాలను వితరణ చేశారు. డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి.రవిప్రకాష్‌లు తమ స్వంత నిధులతో బస్టాండ్‌లో పొరుగు సేవల పారిశుధ్య కార్మికులు, ఇతర కార్యాలయ సిబ్బంది 15 మందికి నూతన వస్త్రాలను అందజేశారు. పాతవూరు అయ్యప్ప దేవాలయం నిర్వహణ కమి టీ బాధ్యులు, విశ్రాంత ఎల్ఐసీ అధికారి రవీంద్రనాథ్ చేతుల మీదుగా ఈ వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డీఎం శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఇతర ఉద్యోగులలాగే పొరుగు సేవలు సిబ్బంది దసరా పండుగ సంతోషంగా జరుపుకోవాలని చిరుకానుక అందజేశామని తెలిపారు.

# వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణిని కలిసిన ఆత్మకూరు నాయకులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని శుక్రవారం ఆత్మకూరు వైసిపి నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. వారు కాకాణిని శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి జిల్లా పార్టీ అధ్యక్షులుగా నియమితులైనందుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. గతంలో జిల్లా అధ్యక్షుడుగా వ్యవహరించి జిల్లాలో వైసిపిని దిగ్విజయంగా కొనసాగించిన కాకాణి గోవర్ధన్‌రెడ్డిని మళ్లీ వైసీపీ అధ్యక్షుడుగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నియమించడం హర్షదాయకమని, శుభపరిణామమని వారు పేర్కొన్నారు. కాకాణి నేతృత్వంతో జిల్లాలో వైసీపీ గతవైభవం సంతరించుకోనుందని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, సిండికేట్‌ఫార్మర్స్‌సొసైటి మాజీ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, జిల్లా వైసిపి యువజనవిభాగం ప్రధానకార్యదర్శి నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, సోషల్‌మీడియా నియోజకవర్గకన్వీనర్ గోగుల బాలఅంకయ్య, వైసిపి నాయకులు గడ్డం శ్రీనివాసులురెడ్డి, కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి శుభాకాంక్షలు : ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కావలి పట్టణం, నియోజకవర్గం ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కావ్య మాట్లాడుతూ.. కష్టాల కడలి నుండి విజయానికి నాంది పలికే పండుగే విజయదశమని తెలిపారు. మనం నిత్యం పూజించే ప్రతి దేవుడు విజయం సాధించిన రోజు విజయదశమి అనే అంటారు. మనందరి జీవితాల్లో విజయాలు రావాలని ప్రతి ఇల్లు సుఖ, సంతోషాలతో ఉండాలని చేపట్టిన ప్రతి పనిలోనూ విజయం సాధించాలని, ప్రతి ఒక్కరు దినదినము ప్రవర్తమానమై వర్ధిల్లే విధంగా సుఖ, సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** బ్యాంకు అందించే సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ యువ శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కెనరా బ్యాంకులో ఖాతాదారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం ఎస్బీవై, పీఎం జేజేబీవై, అటల్ పింఛన్యోజన, సుకన్య సమృద్ధియోజన తదితర పథకాలు, వాటి ప్రయోజనాలపై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. బ్యాంకు సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు కవిత, లీలాసాయికుమార్, సిబ్బంది సందీప్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి : కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానానికి శుక్రవారం ఒక్కరోజే 70వేల నుంచి 80 వేలమంది జనం పోటెత్తారు. దీంతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచనల మేరకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఎప్పటికప్పుడు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో భక్తుల ఏర్పాట్లపై పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులకు కలక్కుండా వేగంగా దర్శనం అయ్యేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సర్వదర్శనం క్యూలైన్లకు సంబంధించి ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి కొన్ని సూచనలు జారీ చేశారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతగా నిలవండి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని గవర్నమెంట్ హాస్పటల్ నందు ఒక గర్భిణీ మహిళకి బి నెగిటివ్ రక్తం అవసరమా కాగా పవర్ యూత్ సేవా సొసైటీ టీం వెంటనే స్పందించి సయ్యద్ సలీం పేషంట్‌కి రక్తం లైవ్‌లో అందించడం జరిగింది. అత్యవసర పరిస్థితుల్లో బి నెగిటివ్ రక్తం అవసరమని చెప్పిన వెంటనే స్పందించిన పవర్ యూత్ స్వచ్ఛంద సేవ సొసైటీ సభ్యులకు, బి నెగిటివ్ రక్తం అందించిన సయ్యద్ సలీంకి గర్భిణీ మహిళా బంధువులు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కోనలో ధనలక్ష్మీగా ఆదిలక్ష్మీ దేవి

**రాపూరు, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి పట్టమహిషి శ్రీ ఆదిలక్ష్మీ తాయారుకి నిర్వహిస్తున్న శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా 9వ రోజు శుక్ర వారం ఆదిలక్ష్మీ అమ్మవారికి ధనలక్ష్మీ అలం కారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం అమ్మవారి మూలమూర్తికి వస్త్రసమ ర్పణ, పుష్పాలంకరణ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు అమ్మవారికి పాలు, పెరుగు, తేనే,నెయ్యి, పంచదారతో పాటు, పలు రకాలైన పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యా లతో స్నపన తిరుమంజనం (అభిషేకం), తదుపరి అమ్మ వారికి ధనలక్ష్మీ అలంకారం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి మూలమూర్తికి పూలాంగి సేవ, సామూహిక కుంకుమార్చన కార్యక్రమం, తదుపరి అమ్మ వారికి ప్రాకారోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామ య్యస్వామి, పెంచలయ్య స్వాముల ఆధ్వ ర్యంలో అమ్మవారికి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ పి.శ్రీనివాసులు రెడ్డి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించు కొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



# సిద్ధి ధాత్రి అలంకారంలో మానసా దేవి



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో చల్లా వంశస్థుల ఆధ్వర్యంలో నిర్మించిన మానసా దేవి అమ్మవారి ఆలయంలో శు క్రవారం దసరా శరన్నవరాత్రి ఉత్సవాల లో భాగంగా 9వ రోజు అమ్మవారిని సిద్ధిధాత్రి అలంకారంలో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం నుంచి మహిళలు గ్రామస్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమార్చన, సహస్ర దీపాలంకరణ, అర్చన, అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. ఆలయాలను పలు రకాల పుష్పాలతోను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

# పోతుకొండ అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వేపినాపి గ్రామపంచాయతీ తూమాయి రోడ్డులో పోతూకొండ దగ్గర వెలిసి ఉన్న అంకాలమ్మ తల్లి 14వ శరన్నవరాత్రి మహోత్సవం సందర్భంగా శుక్రవారం తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, శాసన మండలి సభ్యులు మేరిగ మురళీధర్‌తో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాపూర్ మండల వైఎస్‌ఆర్ సీపీ నాయకులు పాపకన్ను మధురెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నారాయణ రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిషాసురమర్ధిని అలంకారంలో శ్రీ జ్వాలాముఖిఅమ్మవారు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఉత్తరబలిజ వీధిలోని శ్రీ జ్వాలా ముఖి అమ్మవారు ఆలయంలో ఈనెల 3వతేదీ నుండి శరన్నవరాత్రి ఉత్స వాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు తదితర కార్యక్రమాలను రంగరంగవైభవంగా నిర్వహిస్తున్నారు. తొమ్మిదవరోజైన శుక్రవారం శ్రీ జ్వాలాముఖిఅమ్మవారిని శ్రీమహిషాసునమర్ధిని అలంకారంతో ప్రత్యేకంగా పూజించారు. భాజాభ జంత్రీలు, బాణాసంచాలతో ఉత్సవాలు నిర్వహించారు. ఉభయకర్తలుగా సోమవరపుసురేష్‌రెడ్డి-ప్రభావతి, సూర్యసాయికృష్ణ, నాగతేజశ్వనిలు వ్యవ హరించారు. ఉభయకర్తల ఇంటినుండి భాజాభజంత్రీలు, బాణాసంచాల కోలాహలంతో ఉభయాన్ని ఆలయానికి తీసుకొచ్చారు. భక్తులు అధికంగా పాల్గొని అమ్మవారిని సందర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ప్రత్యేక అలంకరణల్లో అమ్మవార్లు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయగిరి పట్టణంలోని పార్వతీ పరమేశ్వరాలయం, శ్రీసంతానలక్ష్మిదేవి ఆలయాల్లో అమ్మవారు శ్రీమహిషాసురమర్ధినిదేవి, శ్రీమహాకాళిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

# మహిషాసుర మర్ధిని అలంకారంలో అమ్మవారు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని శ్రీకృష్ణ మందిరంలో జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్ర వారం మహిషాసుర మర్ధిని అలంకా రంలో కన్యకా పరమేశ్వరి దర్శన మిచ్చారు. అమ్మవారికి కావలసిన పూజా సామాగ్రిని ఉభయ దాతలు రాజా వెంకట రమణయ్య దంపతులు అతని కుమారులు రాజా హరి కిషోర్ రాజా అవినాష్ రాజా కొండల రావులు అందజేశారు. ఈ సందర్భంగా పూజారి అమ్మవారిని మహిషా సుర మర్ధిని అలంకారంగా అలంకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిషాసుర మర్ధిని అలంకారంలో శ్రీ నాగారపమ్మ



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** విజయదశమి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వరికుంట పాడులో నాగర్పమ్మ ఆలయంలో తొమ్మిదవ రోజు శుక్రవారం శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అవతారంలో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చన, అభిషేకం, మహా రుద్ర హెూమం నిర్వహించి, భక్తులకు గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు. ఆలయాన్ని పలు రకాల పుష్పాలతో విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమం భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**విజయం సదా మీతో.....!**
**(దుర్గామాత)తల్లి దీవెనలతో**
**స్ఫూర్తి పొందిన దేవతల విజయగాధలతో**
**దుష్ట శిక్షణ ఆయుధ పూజలతో**
**విజయుడి విజయశమీ ఆకుల అర్చనలతో**
**ఇంద్రుడి వజ్రాయుధ విజయశక్తితో**
**చక్రీధర విష్ణు విజయాలతో**
**శివుని విజయ ఢమరుకనాథంతో**
**కమండల బ్రహ్మ భవ్య విజయాలతో**
**వీణపాణి జ్ఞాన విజయ వినోదాలతో**
**"విజయ దీక్ష కావాలి నీ ఆకాంక్ష"**
**ఆనందాల హరివిల్లుల విజయాను గమనంతో**
**గుండెల్లో సంకల్ప దీక్షతో**
**కర్తవ్య కృషితో**
**తప శక్తి దీక్ష సంపత్తితో**
**గెలుపు ధ్యేయ సాధనతో**
**ప్రయత్నపు పిడిబాకుతో**
**శ్రమసిరా విజయరేఖతో**
**అసత్యం పై సత్యం సాధించిన విజయంతో**
**అధర్మంపై ధర్మం సాధించిన విజయంతో**
**విజయం సదా మీతో..**
**ఆర్యశ్రీ**



**బి.హరికృష్ణ, టీజీటీ తెలుగు**
**డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం, చిల్లకూరు.**

# ధనలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండపై వెలసిన వేద గిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు దసరా దేవీ నవరాత్రుల సందర్భంగా శుక్ర వారం ముందుగా ప్రధాన అర్చ కులు భాస్కరా చార్యులు ఆధ్వ ర్యంలో ఆదిలక్ష్మి అమ్మవారికి అబిషేకం, శ్రీ సూక్త హెూమం అనంతరం శ్రీ ఆదిలక్ష్మి అమ్మవారు భక్తులకు ధనలక్ష్మి అలంకారంలో దర్శనం ఇచ్చారు. ఉభయకర్తలుగా నెల్లూరు వాస్తవ్యులు నాగసూరి శివకుమార్ కుటుంబ సభ్యులు వ్యవహరించగా ఈ కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి పర్యవేక్షించగా అర్చక సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# శివనామస్మరణ చేస్తూ పల్లకీ సేవ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** శరన్నవరాత్రి మహెూత్సవాల్లో భాగంగా శివ నామస్మరణ చేస్తూ భక్తులు పల్లకి సేవ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని బ్రహ్మదేవం గ్రామపంచాయతీ దేవదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో ఉన్నటువంటి కామాక్షి తాయి కైలాసనాథ స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి స్వామి పల్లకి సేవ ఘనంగా జరిగింది. భక్తులు శివనామ స్మరణ చేస్తూ పల్లకి మోసినారు. బాణాసంచా పేలుళ్లు, విద్యుత్ దీపాలు అలంకరణ, శివనామ స్మరణ చేస్తూ స్వామివారి పల్లకిని మోసినారు. ఆలయ అర్చకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ పూజా కార్యక్రమాలు చేశారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**భక్తుల సేవలో శభాష్..**

# నమ్మకాన్ని నిలుపుకున్న ఓట్నూరు సురేంద్ర యాదవ్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** గ్రామ దేవత శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మ వారి దేవస్థానం ఫెస్టివల్ కమిటీ చైర్మన్‌గా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఎంతో నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలకు పూర్తి న్యాయం చేస్తూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఫెస్టివల్ కమిటీ చైర్మన్ ఓట్నూరు సురేంద్ర యాదవ్, 19 మంది కమిటీ సభ్యులు శభాష్ అనిపించుకున్నారు. గత 8 రోజులుగా ఫెస్టివల్ కమిటీ సభ్యులు తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు పడిన కష్టం మరువలేనిది. పెద్ద ఎత్తున భక్తులకు ఈసారి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చిన్న లోటుపాట్లు సహజమైన అవి ఎక్కడ కనిపించ లేదు. మొత్తం ఫెస్టివల్ కమిటీ మొత్తం ఒక టీం లాగా పని చేసి ప్రశంసలు అందుకున్నారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కార్యాలయంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవంను జ్యోతి ప్రజ్వలనతో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ పెంచలయ్య ప్రారంభించారు. అనంతరం సీపీడీఓ మాట్లాడుతూ.. భవిష్యత్తు దృష్ట్యా బాలికల కోసం అనే తీమ్‌తో ఈ సంవత్సరం అంతర్జాతీయ బాలిక దినోత్సవం జరుపుకుంటున్నామని తెలియచేశారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.సురేష్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. స్త్రీలు అడుగడుగునా అన్ని విషయాల్లో అణచివేయబడుతున్నారు. ఏ దేశ జనాభాలోనైనా స్త్రీలు, బాలికలు దాదాపు సగం మంది ఉన్నారన్నారు. వీరిని సాంఘికంగా, ఆర్థికంగా, లైంగిక వివక్షణతో అడుగడుగున అణచి వేయబడుతున్నారని చెప్పారు. ప్రపంచ దేశాలలో స్త్రీ, బాలికలు అణచివేయబడే విషయంలో భారతదేశం ప్రథమ వరసలో ఉంటుందని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదని పేర్కొన్నారు. బాలికలు, స్త్రీలు అణిచివేయబడటం అనేది పురాతన కాలము నుంచి ఇప్పటివరకు రోజు జరిగే ప్రక్రియలో భాగమే, దీనిలో పెద్దగా ఆశ్చర్య పడాల్సిన అవసరం ఏమీ లేదని పేర్కొన్నారు. ఇన్ఫోసిస్ డైరెక్టర్ అయినా సుధా మూర్తి కూడా చదువు అయిపోయిన తర్వాత లింగ వివక్షత గురి అయినదని చెప్పారు. చదువు అయిపోయిన తర్వాత టాటా గ్రూప్‌లో ఉద్యోగ నిమిత్తం ఇంటర్వ్యూకి వెళ్లినప్పుడు నీవు స్త్రీవి ఈ ఉద్యోగం ఎలా చేయగలవు అని అవహేళనగా మాట్లాడటం జరిగిందన్నారు. ఈ విషయంలో సుధా మూర్తి గట్టిగా వ్యతిరేకించి నాకు అవకాశం ఇవ్వండి నా సమర్థత ఏమిటో చూపిస్తాను అని చెప్పారు. ఈ విధంగా వారికి నచ్చచెప్పిన తర్వాత ఉద్యోగం ఇచ్చారు. ఈమె ఉద్యోగంలో అంచెలంచెలుగా ఎదిగి టాటా గ్రూపు నుంచి బయటకు వచ్చి నారాయణ మూర్తిని వివాహం చేసుకొని ఇన్ఫోసిస్ సంస్థను స్థాపించి దానికి డైరెక్టర్‌గా ఉంటూ కొన్ని లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపిస్తుందని చెప్పారు. ప్రస్తుతానికి ఆమె రాజ్యసభ సభ్యురాలుగా ఉంటూ స్త్రీల హక్కుల కోసం నిరంతరం పార్లమెంటులో నాయకులను నిలదీస్తూనే ఉందని తెలిపారు. పాకిస్తాన్‌లో ఒక చిన్న గ్రామంలో ఒక ఎలిమెంటరీ స్కూల్ టీచర్ కూతురైన మలాల ఒక గొప్ప ఉదాహరణగా చెప్పవచ్చును. ఆమె చిన్నతనంలో ఉన్నప్పుడు ఆఫ్ఘనిస్తాన్ ఉగ్రవాదులు పాకిస్తాన్ భూభాగాన్ని కొంత ఆక్రమించి యుద్ధాన్ని కొనసాగించి, ముస్లిం బాలికలకు చదువు అవసరం లేదని ప్రకటన జారీ చేసినప్పుడు ఐక్యరాజ్య సమితి దృష్టికి తీసుకొని వెళ్లి ఐక్యరాజ్య సమితిలో ప్రశగించిన అతి చిన్న వయస్సు బాలికగా ప్రసిద్ధి చెంది బాలికల హక్కులు కోసం పోరాటం చేసి నోబెల్ బహుమతి పొందనదని ప్రపంచవ్యాప్తంగా అనేక మంది మహిళలు రాజ్యాలు, దేశాలను పరిపాలించారు వారిలో ముఖ్యంగా చెప్పుకోదగిన వారిలో ఇందిరా గాంధీ, సిరి మావో బండారి నాయక్, ఖలీదా జియా, బెనజీర్ భుట్టో మొదలైన వారు. ఇలాంటి సమర్థులైన స్త్రీ మూర్తులు, బాలికలను అణచివేయటం జరిగిందన్నారు. ఇలాంటి అనిచివేతలే కాకుండా సాంఘిక దురాచారాలైన కన్యాశుల్కం, బాల్య వివాహం, జోగిని వ్యవస్థ, మాతంగి, కన్యలు, ఇలాంటి వాటిలో స్త్రీ అణిచివేయబడుతుంది. పోషకాహార విషయాల్లో లైంగిక విచక్షణతో పోషకాహారాలు స్త్రీలకు లేదా బాలికలకు సరిగా అందక ప్రపంచవ్యాప్తంగా రెండు కోట్ల మంది చనిపోతున్నారు అని నోబెల్ బహుమాన గ్రహీత ప్రొఫెసర్ అమర్త్యసేన్ చెప్పారు. ప్రపంచ జనాభాలు 50 శాతం వరకు బాలికలు, స్త్రీలు ఉన్నారని చెప్పారు. స్త్రీలకు సమాన హక్కులు కల్పించడమే కాకుండా ఆచరించి స్త్రీ విద్యను ప్రోత్సహించి వారిని అభివృద్ధిలో భాగ సౌమ్యంగా చేయాలన్నారు. మనకు ప్రేమను పంచే తల్లి, చెల్లి, నాయనమ్మ, అమ్మమ్మ, పిన్ని, అత్త వారందరి చిన్ననాటి రూపమే బాలికలు. ఇలాంటి బాలికలను మనము ప్రేమగా చూసుకుందాం, ప్రేమగా పెంచుకుందాం, రక్షణ కలిపేద్దాం, బాగా చదివిద్దాం, ధైర్య సాహసాలు నేర్పుదాం, ఎలాంటి వైపరీత్యాలు నైనా తట్టుకొని జీవించే విధంగా సామాజిక బాధ్యత వారికి కూడా కల్పించి ముందుకు నడిపిద్దాం అన్నారు. స్త్రీలు లేనట్లయితే మానవ సమాజమే ఉండదని పేర్కొన్నారు. స్త్రీల అభ్యున్నతికి మనం కంకణం కడదామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దిశా సీఐ, కృష్ణారెడ్డి, ఐటీడీఏ ఏఎల్ఓ శాంతి, గర్ల్ చైల్డ్, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్చకులకు స్వయం ప్రతిపత్తి విషయంలో ప్రభుత్వానికి కృతజ్ఞతలు



### తిరుపతి పార్లమెంట్ టీడీపీ గౌరవాధ్యక్షులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఆలయాల్లో అర్చకులకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం టీడీపీ గౌరవ అధ్యక్షులు, బ్రహ్మదేవం కైలాసనాథ స్వామి ఆలయ అర్చకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ అన్నారు. శుక్రవారం ఆయన తన నివాసం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ గౌరవాధ్యక్షులు కొత్తపల్లి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని టీడీపీ గౌరవాధ్యక్షులు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆలయాల్లో రాజకీయ జోక్యం ఎక్కువగా ఉండేది అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో బ్రాహ్మణ సంఘాలకు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ అర్చకులకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం చరిత్రలో నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. రాజకీయ అధికార జోక్యానికి ఫుల్ స్టాప్ పెడుతూ పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో అర్చకులకే విస్తృతమైన అధికారాలకు ఇవ్వడం చాలా మంచి పరిణామం అని కూటమి ప్రభుత్వానికి బ్రాహ్మణ సంఘాల ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. వైదిక విధుల్లో అర్చకులకే పూర్తి అధికారం కలిపిస్తూ చివరకు దేవదాయ శాఖ కమిషనర్ తో పాటు ఇతరుల ప్రమేయం ఏమాత్రం లేకుండా చేయడం చాలా హర్షించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. పూజలు, కుంభాభిషేకాలు, యాగాలు కార్యక్రమాల నిర్వహణలో దేవాలయాల ఆగమ శాస్త్రం ప్రకారం వైదిక విధులు నిర్వహించుకునేలా అర్చకులకు రాష్ట్ర ప్రభుత్వం అధికారం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమాల నిర్వహణలో ఏకాభిప్రాయం లేకపోతే పీఠాధిపతులను సంప్రదించాలని జీవో తీసుకురావడం చాలా మంచిదని టిడిపి గౌరవాధ్యక్షులు కొత్తపల్లి అన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలియజేశారు. అర్చకులకు పూజలు చాలా ముఖ్యమని వారి పట్ల గౌరవం చూపుతూ రాజకీయ ప్రమేయం లేకుండా చేయడం పట్ల బ్రాహ్మణ సంఘాలు ప్రభుత్వానికి రుణపడి ఉన్నాయని కొత్తపల్లి తెలిపారు. రాష్ట్రస్థాయిలో బ్రాహ్మణ కార్పొరేషన్ వ్యవస్థను మరల తీసుకొస్తూ అనుభవం కలిగిన వారికి అవకాశం కల్పిస్తూ సలహాలు సూచనలు తీసుకొని వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చిన్న ఆలయాలకు ఉన్నటువంటి ఆదాయ పరిమితిని ఐదు లక్షల నుంచి 20 లక్షలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# కేరళ రాష్ట్రంలో మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించిన నగర కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఇతర రాష్ట్రాల పురసేవల అధ్యయనంలో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ కేరళ రాష్ట్ర రాజధాని తిరువనంతపురంలోని మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. కేరళ రాష్ట్రంలో తాగునీటి సరఫరా, మంచినీటి యాజమాన్యం విధానాలపై కేరళ వాటర్ అథారిటీ జీవన్ బాబుతో సమావేశంలో పాల్గొన్నారు. జెన్ రోబోటిక్స్ కంపెనీలో ఆటోమేటెడ్ పారిశుద్ధ్య నిర్వహణ యంత్రాలైన బండికూట్, విల్ బోర్ తదితర వాటి పనితీరును కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించారు.

# రాపూరులో నేదురుమల్లి పర్యటన




**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు మండలంలో వైఎస్ఆర్ సీపీ వెంకటగిరి నియోజక వర్గ సమన్వయకర్త అయిన నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి మండల వైఎస్ఆర్ సీపీ యూత్ అధ్యక్షుడు తెగచర్ల గ్రామానికి చెందిన బొడ్డు అవినాష్ రెడ్డి వివాహ వేడుకకు శాసన మండలి సభ్యులు మేరిగ మురళీధర్‌తో కలిసి హాజరయ్యారు. వరుడిని ఆశీర్వదించిన అనంతరం సైదాదు పల్లి గ్రామ వైఎస్ఆర్ సీపీ నాయకులు బొమ్మిరెడ్డి వెంకట రమణారెడ్డి తండ్రి శ్రీనివాసులు రెడ్డి ఇటీవల మరణించారని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులపై సెక్రెటరీ, మేస్త్రీల వేధింపులు ఆపాలి

### కత్తి శ్రీనివాసులు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ 54వ డివిజన్లోని భగత్ సింగ్ కాలనీ సచివాలయ పరిధిలోని పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులపై సెక్రెటరీ, మేస్త్రీల వేధింపులు ఆపాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు కత్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భగత్ సింగ్ కాలనీ సచివాలయం పరిధిలో పనిచేస్తున్నటువంటి కార్మికులపై ముఖ్యంగా మహిళల కార్మికులపై సెక్రటరీలు, మేస్త్రీలు అనేక విధాలుగా వేధింపులకు గురిచేస్తున్నారని తెలియజేశారు. అదేవిధంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉద్ధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, మున్సిపల్ కార్మికుల వర్కర్స్ యూనియన్ నాయకులు కొండమ్మ, మున్సిపల్ కార్మికులు, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో మహాకాళి అలంకారంలో అన్నపూర్ణాదేవి అమ్మవారు





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణం లోని శ్రీఅన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వరాలయం (శివాలయం)లో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహర్నవమి సందర్భంగా అన్నపూర్ణాదేవికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకులు బ్రహ్మశ్రీ మేళ్ళచెరువు శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో అన్నపూర్ణాదేవి అమ్మవారికి మహాకాళీ అలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకాశీవిశ్వేశ్వర స్వామికి, అన్నపూర్ణాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు, ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. మహర్నవమి సందర్భంగా అమ్మవారికి హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సంతోష్‌కుమార్‌స్వామి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు విరివిగా హాజరై అమ్మవారిని, స్వామివారిని సందర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మహిళాభక్తులు అధికంగా పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఇసుక మృగ్యం - సర్వత్రా ఆగ్రహం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో, మున్సిపల్ పరిధిలోని గ్రామాల్లో ఇసుక లభించక భవననిర్మాణ యజమానులు తీవ్రంగా ఇబ్బంది పడుతుండగా భవననిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోతున్నామని లబోదిబో మంటున్నారు. ఇసుక కొరతతో అటు భవననిర్మాణకార్మికులు, ఇతటు భవన నిర్మాణ యజమానులు ప్రభుత్వంపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఇసుకను అందుబాటులో లేకుండా చేయడం, దొరికిన చోట ధరలు అధికం గా ఉండడం, ఉచిత ఇసుకఅంటే ఇదేనా అని ప్రశ్నించే పరిస్థితి ఏర్పడింది. ఆత్మకూరు మండలానికి ఇసుక అందుబాటులోకి వచ్చేదెన్నటికో అని పలువురు ప్రశ్నిస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ఇసుక అందుబాటు లో ఉచితంగా లభిస్తుందని అందరూ ఎంతగానో ఆశపడ్డారు. తీరా నాలుగు నెలలైనా ఆత్మకూరు పట్టణానికి, మండలానికి ఇసుక అందుబాటులో లేకపోగా చారెడు కూడా దొరికే పరిస్థితి లేదు. అదీగాక ఇసుక లభించేచోట పరిస్థితి గమనిస్తుంటే ఉచితమన్నమాటేకానీ కొనుగోలు చేయాల్సిందేనని, అదీగాక అధికంగా వ్యయం చేయాల్సినట్టుగా ఉందని సర్వత్రా వాపోతు న్నారు. గతం ప్రభుత్వంలో ఇసుక కొరతతో అందరూ తీవ్రంగా ఇబ్బంది పడగా ఇసుకాసురులు మాత్రం మాఫియాలుగా ఏర్పడి నదుల్లో ఇసుకను కొల్లగొట్టడం, రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చెలరేగడం తెలిసిందే. కాగా తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ఇసుక ఉచితంగా లభిస్తుం దన్న హామీ మేరకు అందరూ ఎదురుచూస్తుండగా ఆత్మకూరు మండలంలో ఇసుకరీచ్‌ను కూడా నిర్ధారణ చేయలేదు. మండలంలోని అప్పారావుపాళెం వద్ద పెన్నానది, బట్టేపాడు మార్గంలో బొగ్గేరు ఉన్నాయి. ఇసుకరీచ్ మాత్రం అప్పారావుపాళెం వద్ద ఉంటుండేది. పెన్నానదిలో ఇసుక నాణ్యంగా ఉంటుందని, బొగ్గేరులో ఓమోస్తరుగా ఉంటుందని భావిస్తుంటారు. అయితే ఈదపా ఇప్పటివరకు అప్పారావుపాళెం వద్ద ఇసుకరీచ్‌ను నిర్ధారించడం కానీ, ప్రారంభించడం కానీ జరగలేదు. దాంతో గత నాలుగునెలలుగా జనాలు ఇసుకకొరతతో అల్లాడుతున్నారు. పెన్నానది, బొగ్గేరులవద్దకు ఇసుకకు వెళ్ళాలంటే పోలీసులు పట్టుకొని వాహనాలను సీజ్‌చేస్తున్నారు. కేసులు నమోదైతే పెద్దమొత్తంలో అపరాధరుసుము చెల్లించాల్సి ఉంటుంది. దాంతో ట్రాక్టర్ల యజమానులు ఇసుక వైపుకు వెళ్ళాలంటే హడలిపోతున్నారు. ఒకటిఅరా ట్రాక్టర్లు దొంగచాటుగా ఇసుకను బొగ్గేరు నుండి తరలిస్తుంటే వారికి తనిఖీలు, మామూళ్ళ బెడద తప్పడం లేదు. అదీగాక ఆత్మకూరులో ఇటీవల పోలీస్ అధికారులు నూతనంగా వచ్చారు. వారు కఠినతరంగా వ్యవహరిస్తున్నారని, తమకు ఇసుకకొరత తీవ్రంగా ఇబ్బందికరంగా ఉంటుందని, పనులు ఆగిపోతున్నాయని ట్రాక్టర్ల యజమానులు, భవననిర్మాణదారులు, కార్మికులు చర్చించుకుంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వంపై అసంతృప్తి కూడా వ్యక్తం చేస్తున్నారు. ఇసుకకు తీవ్రంగా ఇబ్బందిపడుతుండగా ఇంకా ప్రభుత్వం ఇక్కడ ఇసుకరీచ్‌ను ఏర్పాటుచేయకుండా కాలయాపన చేస్తుండడం అత్యంత విచారకరమని, బాధాకరమని అభిప్రాయపడుతున్నారు. మరి ఇసుక ఇబ్బందులు ఎప్పటికి తొలగనున్నాయో చూడాల్సి ఉంది.

## ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు : మంత్రి ఆనం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విజయదశమి పర్వదినం సందర్భంగా ప్రజలకు రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శరన్నవరాత్రులు జరుపు కున్న ప్రజలు శనివారం విజయదశమి పండుగను భక్తిప్రపత్తులతో సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు. అందరికి తాము చేపట్టిన, కొనసాగిస్తున్న అన్నికార్యక్రమాల్లో జయం కలగాలన్నదే విజయదశమి పర్వదిన సంకల్ప మని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అన్నివర్గాల ప్రజలకు, నెల్లూరు జిల్లా ప్రజానీకానికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని మంత్రి రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. అందరికీ అమ్మవార్ల ఆశీస్సులుండాలని ఆయన ఆకాంక్షించారు.



## నిత్యవసర సరుకుల ధరలు నియంత్రించేందుకు చర్యలు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నిత్యావసర సరుకుల ధరలు నియంత్రించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టినట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తిన కార్తీక్ తెలిపారు. శుక్రవారం నగరంలోని నవాబ్ పేట రైతు బజారులో వినియోగదారులకు తక్కువ ధరకు వంట నూనెలు అందించే కౌంటర్‌ను రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డితో కలసి జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. వినియోగదారులకు నాణ్యమైన బీపీటీ రకం బియ్యం, కందిపప్పు, పామాయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్ తక్కువ ధరకు అందించేందుకు జిల్లా లో 18 ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. వీటి ద్వారా కందిపప్పు కేజీ రూ.150, బీపీటీ రకం స్టీమ్ రైస్ కేజీ రూ.45, రా రైస్ కేజీ రూ.47లతో పాటు నేటి నుండి పామాయిల్ లీటర్ రూ.110, సన్ ఫ్లవర్ ఆయిల్ లీటర్ రూ.124లకు విక్రయిస్తున్నామన్నారు. ఒక్కో రేషన్ కార్డు పై 3లీటర్ల పామోలిన్, ఒక లీటర్ సన్ఫవర్ ఆయిల్ అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా టమోటాలను కేజీ రూ.42, ఉల్లిపాయలు కేజీ 32 రూపాయలకు అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా ప్రజలను కోరారు. రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పౌర సరఫరాల వ్యవస్థను పటిష్టం చేసి ప్రజలకు నిత్యవసరాలను సరసమైన ధరలకు అందించేందుకు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి సమిష్టిగా కృషి చేస్తున్నారన్నారు. రేషన్ షాపులను పటిష్టం చేసి, బహిరంగ మార్కెట్లో ధరలను నియంత్రించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ వెంకటరమణ, మార్కెటింగ్ శాఖ ఏడి అనిత తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసురమర్ధిని అలంకారంలో అమ్మవారు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి కోదండరామ స్వామి ఆలయంలో ఈనెల 3వతేదీ నుండి శరన్నవరాత్రి మహోత్సవా లను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ చైర్మన్, మాజీ కౌన్సిలర్ దోర్నాదుల సురేష్‌బాబు, కార్యదర్శి పొన్నూరు హజరత్తయ్య, కోశాధికారి దేవతి సుధాకర్‌రావు, సంయుక్త కార్యదర్శి గార్లపాటి సురేష్‌బాబు, ఉత్సవకమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి రోజుకొక అలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ మేళతాళాలు, భాజాభజంత్రీలతో ఉత్సవాలు నిర్వహిస్తూ, అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ప్రతిరోజూ ఒక్కో అలంకారంతో పూజలు నిర్వహిస్తున్నారు. తొమ్మిదవరోజైన శుక్రవారం మహర్నవమి సందర్భంగా అమ్మవారిని మహిషాసురమర్ధిని అలంకారం తో పూజించగా ఉభయకర్తలుగా నిడమానూరురమేష్, దోర్నాదుల సుబ్బ య్య, పేటేటికృష్ణయ్య, అమరా పద్మావతి, పరిటాల నాగేశ్వరరావు, గ్రంధే వెంకటకృష్ణ, వెంకటశ్రీహరి, వాయుగుండ్ల నాగేశ్వరరావు, అనిశెట్టి సుబ్బా రావు, పరిటాల రామకృష్ణ, కొత్త నారాయణ, సురేష్, వాయుగుండ్ల శివయ్య, అమరా అపర్ణ, మెంటా వెంకటేశ్వర్లు, తుమ్మలపెంట రత్నమ్మ, కనమర్లపూడి గురుబ్రహ్మం, చిన్ని నారాయణస్వామి, సోమిశెట్టి మస్తా నయ్య, వాయుగుండ్ల రాజేశ్వరమ్మ, సుంకు ధనమ్మలు వ్యవహరించారు. మహర్నవమి సందర్భంగా ఉట్టిమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యువత కోలాహలంగా పాల్గొన్నారు. ఆలయకమిటీ ప్రతినిధులు, ఆర్యవైశ్య ప్రముఖులు, భక్తులు పాల్గొని అమ్మవారిని సందర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఎన్నో అసాధ్యాలు బీజేపీతోనే సాధ్యం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలోని గౌతమి నగర్, సర్వేపల్లి కట్టలో శు క్రవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. కుల మతాలకు అతీతంగా సభ్యత్వం తీసుకోవడం ద్వారా బీజేపీ కుటుంబంలో చేరాలని ప్రజలకు పిలుపునిచ్చాము. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామ మందిరం, త్రిపుల్ తలాక్ రద్దు, మహిళా బిల్లు, వన్ నేషన్, వన్ రేషన్, సివిల్ కోడు లాంటి ఎన్నో అసాధ్యాలు బీజేపీతోనే సాధ్యమని ప్రజలకు వివరించి బిజెపి సభ్యత్వం నమోదు చేయించాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్, మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు ఘంటా విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

▶ మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మ కూరు నియోజకవర్గ ప్రజలకు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలి పారు. ఈ విజయదశమి పర్వదినం అందరికీ శుభం చేకూర్చాలన్నారు. దుర్గామాత, శ్రీరాముని ఆశీస్సులతో చేపట్టే ప్రతిపనిలో విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి పండుగ అని, ఈవిజయదశమి అందరి జీవితాల్లో ఆశ, ధైర్యం, శక్తి నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని అందరు అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, అన్నివర్గాల ప్రజలు, వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు విజయదశమి సందర్భంగా ఆయన శు భాకాంక్షలు తెలిపారు.

# కల్కి అలంకరణలో మలయప్ప స్వామి దర్శనం



## - అశ్వ వాహనంపై ఊరేగిన స్వామివారు

**తిరుమల మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన శుక్రవారం రాత్రి అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో మలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటలకు వాహనసేవ ప్రారంభమైంది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్లు వేదమంత్రాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా వర్ణిస్తున్నాయి. అందువల్ల అశ్వాన్ని అధిరోహించిన పరమాత్మ ఇంద్రియాలను నియమించే నియామకుడు. పరమాత్మను అశ్వ స్వరూపంగా కృష్ణయజుర్వేదం తెలియజేసింది. స్వామి అశ్వవాహనాదిరూఢుడై కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తూ కలిదోషాలకు దూరంగా ఉండాలని, నామ సంకీర్తనాదులను ఆశ్రయించి తరించాలని ప్రబోధిస్తున్నాడు. కాగా, బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన ఆదివారం ఉదయం 6 నుండి 9 గంటల వరకు స్వామిపుష్కరిణిలో స్నపన తిరుమంజనం, చక్రస్నానం నిర్వహిస్తారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు ధ్వజావరోహణం జరుగనుంది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో శ్యామలరావు







# 93 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

## - రెండు కార్లు స్వాధీనం ఐదుగురు అరెస్ట్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాలు మేరకు నెల్లూరు జిల్లా సోమశిల సమీపంలో 93 ఎర్రచందనం దుంగలు, రెండు కార్లు స్వాధీనం చేసుకుని, ఐదుగురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జి,టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గదర్శకత్వంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి. వారికి వచ్చిన సమాచారం ద్వారా ఆర్ ఐ (ఆపరేషన్స్)కె. సురేష్ కుమార్ రెడ్డి టీమ్సు లోని ఆర్ ఎస్ ఐలు కె. సురేష్ బాబు, టి.విష్ణు వర్ధన్ కుమార్ బృందం సోమశిల-అనంత




సాగరం మార్గం లో ఐదుగురు వ్యక్తులను పట్టుకున్నారు. వారిలో నలుగురిది తమిళనాడు తిరువన్నామలై జిల్లా, ఒకరిది పాండిచ్చేరి వాసుడుగా గుర్తించారు. వారి నుంచి 93ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వారిని టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించగా, ఎస్ ఐ సీహెచ్ రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శివయ్య సన్నిధిలో ఆయుధ పూజ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** దక్షిణ కాశి రాహుకేతు పూజలకు నిలయమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో దసరా మహోత్సవాలు సందర్భంగా శుక్రవారం ఆలయంలో ఆయుధ పూజ మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏడాది పాటు స్వామి అమ్మవార్ల, పరివార దేవత మూర్తుల అలంకరణకు ఉపయోగించే వస్తువులు, స్వామి అమ్మవార్ల అభిషేకాలు నిర్వహించి వస్తువులకు వినాయక స్వామి ఆలయం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ధూప దీప నైవేద్యాలతో అర్చక స్వాములు వేగమంత్రాలు పట్టిస్తూ ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ, కృష్ణారెడ్డి, ఆలయ పర్యవేక్షణ దారులు, హరి యాదవ్, సూరి గురుకుల్, అర్ధగిరి స్వామి, ప్రభాకర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో పలు విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఆయుధ పూజ సందర్భంగా దుస్తులను పంపిణీ చేశారు.





# శ్రీ చండీమాతగా దర్శనమిచ్చిన చాముండేశ్వరి దేవి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిసర ప్రాంతమైన చదల గ్రామంలో వెలిసిండు చౌడేశ్వరి దేవి దుష్ట నివారిణి, కష్టసంహారిణీ సకలభయ హారిణిగా సమస్త లోకాలు కీర్తించబడే శ్రీ చండీ రూపంలో శ్రీ సప్త మాతృక సమేత శ్రీ చౌడేశ్వరి దేవి మూలవిరాట్టు శుక్రవారం దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో రుత్వికులు వేద పారాయణంతోపాటు వివిధ హోమాలను నిర్వహించారు అనంతరం అమ్మవారి మూలవిరాట్ ను వివిధ ప్రాంతాల నుండితెప్పించిన వివిధ జలాలతో అభిషేకించారు. సుగంధ ద్రవ్య తైల మధుర ఫలములతో అమ్మవారికి పలుమార్లు అభిషేకం నిర్వహించారు శ్రీ చండీ హోమం లో పాల్గొనేందుకు ఆలయ పరిసర గ్రామాలనుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చారు. దసరా బ్రహ్మోత్సవాల ఉత్సవాల నిర్వాహకులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఉషశ్రీ దంపతులచే హోమ ద్రవ్య సమర్పణ పూర్ణాహుతి మహా మంగళహారతి ఇచ్చారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో ట్రస్ట్ కార్యదర్శి శివకుమార్ రెడ్డి వారి బృందం చే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో చదల గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చంద్రబాబు తోనే రాష్ట్రం అభివృద్ధి : పుట్టు

**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలన్న పట్టణ గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తోనే అభివృద్ధి చెందుతుందని జెమిని గ్రూపు సి . ఇ 'ఒ పుట్టు రమణమూర్తి అన్నారు అనంతరం ఆయన నేటి దిన పత్రిక సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా వెనుకబడి ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ 6 పథకాలను ఒకటి తరువాత మరోక పథకానికి శ్రీకారం చుటు తూ ముందుకు సాగుతున్నారని అన్నారు అదేవిధంగా తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే గత ప్రభుత్వంలో నిధులు కొరతతో ఆగిన పనులను కూడా భాధ్యతగా 'తీసుకుని నిధులు మంజూరు చేసి ఆ పనులను కూడా పూర్తి చేయించిన ఘనత చంద్రబాబు నాయుడు కే దక్కిందని అన్నారు



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయన కుమారుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయుడు అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి ఇటు ప్రజా సంక్షేమం రెండు కళ్ళు గా చూచు కొంటూ ఎక్కడ కూడ అన నీతికి తావు లేకుండ అంతేకాకుండ అధికార పార్టీలో పొరపాటు చేసిన వారు ఎంతటి వారైనా వారిపై చర్యలు తీసుకుంటూ పార్టిని కాపాడు కొంటూ వస్తున్నారని అన్నారు ఇందులో భాగంగా సూళ్లూరుపేట నియోజక వర్గం తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జి నెలవల సుబ్రమణ్యం కొండెపాటి గంగాప్రసాద్ సహాయ సహకారాలు వీసుకుంటూ స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ సూళ్లూరుపేట నియోజక వర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలను అనుసరించి పట్టణ గ్రామాల అభివృద్ధి కోసం కష్టపడుతూ ప్రజల ముందుకు పోతున్నారని ఆయన అన్నారు.

# జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

## - విజయానికి ప్రతీక దసరా పండుగ : కలెక్టర్, జేసీ, డీఆర్‌ఓ

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయ దశమి. అదే స్ఫూర్తి తో ప్రతి ఒక్కరూ విజయాలు సాధించాలని ఆ దుర్గా దేవి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి నిండు గా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో సిరిసంపదలతో తుల తూగాలని కోరుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి డిఆర్‌ఓ బి పుల్లయ్య తెలిపారు.







కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి, డిఆర్‌ఓ పుల్లయ్య

27 పుణ్య నదుల నుంచి

# నేడు అభిషేక జలం

▸ నేడు ప్రతిష్టాత్మకంగా రావణాసుర వధ కార్యక్రమం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థాన నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం రావణాసుర వధ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేశంలో 27 పుణ్య నదుల నుంచి తీసుకువచ్చిన పవిత్రమైన జలాన్ని అభిషేకించి వచ్చిన భక్తులపై చల్లనున్నారు. గూడూరులోని కోటా సునీల్ కుమార్ స్వామి ప్రత్యేక పూజలు అనంతరం ఈ జలాన్ని టిడిపి నేతలు దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డికి అందజేశారు. రావణాసుర వధ కార్యక్రమాన్ని చూసేందుకు వచ్చే వేలాదిమంది భక్తులపై ఈ అభిషేక జలాన్ని చల్లనున్నారు. వేలాదిమంది భక్తులు ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాలుపంచుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.


























